
తెలుగు దిన పత్రిక
ప్రజా జ్యోతి
ప్రతి అక్షరం ప్రజల పక్షం
ఖమ్మం
బుధవారం 22-5-2024
పేజీలు :8



## సోషల్ మీడియా పోస్ట్ కు స్పందించి ఆర్థిక సహాయం అందించిన ఉపాధ్యాయులు

**పెనుబల్లి, మే21 (ప్రజాజ్యోతి):** పెనుబల్లి మండలం రామచంద్రరావు బంజర గ్రామంలో నివసిస్తున్న నిరుపేద కుటుంబానికి చెందిన అనంతోజు సౌమ్య (తండ్రి భాస్కర్) బ్రెయిన్ ట్యూమర్ తో బాధపడుతూ హైదరాబాద్ నిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నది. ఈ చికిత్సకు దాదాపు 6 లక్షల వరకు ఖర్చు అవుతుంది అని డాక్టర్లు తెలుపగా, ఈ విషయాన్ని సౌమ్య కుటుంబ సభ్యులు సోషల్ మీడియాలో పోస్ట్ చేసి దాతల నుండి ఆర్థిక సహాయం కోరడం జరిగింది. దానికిగాను పెనుబల్లి మండలంలోని ఉపాధ్యాయులు స్పందించి 37 వేల రూపాయలను వారి కుటుంబానికి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వివి రామారావు, వనమా నాగేశ్వరావు, రవికుమార్, నాళ్ళ సురేష్ బాబు పాల్గొన్నారు.



# మల్లన్న విజయాన్ని ఆపలేరు

- కేసీఆర్ ముక్కు నేలకు రాసినా ఫలితం ఉండదు
- పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో లక్షకు పైగా మెజారిటీ పక్కా..
- బీఆర్ఎస్, బీజేపీలకు ఓటు అడిగే నైతిక హక్కు లేదు
- పాలేరు పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనంలో రాష్ట్ర మంత్రి పొంగులేటి
- కేసీఆర్, కేటీఆర్ కుతంత్రాలు ఇకపై చెల్లవు: తీన్మార్ మల్లన్న

**ప్రజాజ్యోతి (21 మే) ఖమ్మం ప్రతినిధి:** ఖమ్మం, నల్లగొండ, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తీన్మార్ మల్లన్న గెలుపును కేసీఆర్ ముక్కు నేలకు రాసినా ఆపలేరని, లక్షా పాతికవేల మెజారిటీ తో ఘన విజయం సాధిస్తామని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మంగళవారం ఖమ్మం రూరల్ మండలంలోని టీసీవీ రెడ్డి ఫంక్షన్ హాల్లో జరిగిన పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనంలో ఆయన ప్రసంగించారు. తీన్మార్ మల్లన్న పై 100 కేసులు ఉన్నాయని బీఆర్ఎస్ వారు అంటున్నారని, గత ముఖ్యమంత్రి నియంత పోకడను, ప్రభుత్వ అరాచకాలను ప్రశ్నించినందుకు, వేలెత్తి చూపినందుకే ఈ అక్రమ కేసులు బనాయించి, తిప్పిన పోలీస్ స్టేషన్ తిప్పకుండా జైల్లో పెట్టి పైశాచికానందం పొందారని అన్నారు. భార్యాబిడ్డలను హింసించారని.. కేసీఆర్ కు ఇంగిత జ్ఞానం లేదని, ఆయన తీరును సమ సమాజం హర్షించదని తెలిపారు. గత ఎన్నికల్లోనే తీన్మార్ మల్లన్న గెలిచేవాడని, గట్టి పోటీ ఇచ్చారని.. కేసీఆర్ తిమ్మిని బమ్మి చేసి గట్టెక్కారని విమర్శించారు. ఈ ఉప ఎన్నిక బీఆర్ఎస్ వైఫల్యంతో వచ్చిందని.. పట్టభద్రులంతా తీన్మార్ మల్లన్నను గెలిపించి, ప్రశ్నించే గొంతుకు పట్టం కట్టి చట్టసభకు పంపాలని కోరారు.

### బీజేపీకి ప్రజల కష్టాలు పట్టవు

కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ప్రజలకు చేసింది ఏమీ లేదని రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి విమర్శించారు. రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామంటూ నమ్మించి అధికారంలోకి వచ్చిన బీజేపీ.. ఆ తర్వాత ఉన్న

మిగతా 2లో

### సర్కారు బడిలో చదివి సేవ చేస్తున్న..

బీఆర్ఎస్ వారు అమెరికా నుంచి అభ్యర్థిని దించారని, తాను చదివింది సర్కారు బడిలోనే అయినా వందమందికి విద్యా బోధన చేయిస్తున్నానని తీన్మార్ మల్లన్న అన్నారు. ఎప్పుడూ ప్రజల పక్షాన నిలిచానని, కేసులకు బెదరలేదని, ప్రాణం ఉన్నంతవరకు జనం బాటలోనే నడుస్తానని అన్నారు. పట్టభద్రులు, ప్రజా సమస్యలను చట్టసభలో వినిపిస్తానని.. ఒక్క అవకాశం ఇచ్చి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ఖమ్మం లోక్ సభ అభ్యర్థి రామ సహాయం రఘురాం రెడ్డి, ఎమ్మెల్సీ ఎన్నికల ఇన్ చార్జ్ రఘునాథ్ యాదవ్, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, రాష్ట్ర విద్యా, మౌలిక వసతుల కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయబాబు, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, సీనియర్ నాయకులు మద్దినేని స్వర్ణకుమారి, సీపీఐ నాయకులు దండి సురేష్, జెడ్పీటీసీ బెల్లం శ్రీను, ఎంపీపీ బోడ మంగీలాల్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు కళ్లెం వెంకటరెడ్డి, రైట్ చాయిస్ అధినేత మె%శీ%డెం కిరణ్, నాయకులు చావా శివరామకృష్ణ, నెల్లూరి భద్రయ్య, మద్ది మల్లారెడ్డి వందలాదిమంది పట్టభద్రులు తదితరులు పాల్గొన్నారు.

## ఆధునిక భారత నిర్మాత రాజీవ్ గాంధీ...

- సాంకేతిక విప్లవం భారత్ ను అగ్రదేశాల సరసన నిలబెట్టింది...
- తీన్మార్ మల్లన్న గెలుపు ఖాయమైంది...
- కాంగ్రెస్ ప్రజాపాలన పై ప్రతిపక్ష సన్నాసులు ఏడుస్తున్నారు.. తుమ్మల నాగేశ్వరరావు



4లో

## రైతులు ఇబ్బందులు పడకూడదు...

- కొనుగోలు కేంద్రాల్లో టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలి...
- రైతులు ఆనందంగా ఉన్నారు...
- జిల్లా స్పెషల్ ఆఫీసర్... సురేంద్ర మోహన్

5లో



# ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఏనుగుల రాకేష్ రెడ్డిని గెలిపించాలి.

**జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు.**

**ముదిగొండ మే21(ప్రజా జ్యోతి):** వరంగల్,ఖమ్మం, నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు అన్నారు.పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ ముదిగొండలో మంగళవారం బిఆర్ఎస్ కార్యకర్తల సమావేశం నిర్వహించారు.ఈసందర్భంగా జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు మాట్లాడుతూ విద్యావంతుడు,ప్రశ్నించే గొంతు ఏనుగుల రాకేష్ రెడ్డిని ఎమ్మెల్సీగా గెలిపించాలన్నారు.పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో పార్టీ శ్రేణులు ప్రతి ఒక్క ఓటర్ ను,కలిసి మొదటి ప్రాధాన్యత ఓటును రాకేష్ రెడ్డికి వేయించి విధంగా కృషి చేయాలన్నారు.ఈసమావేశంలో మధిర నియోజకవర్గ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సమన్వయకర్త,అడ్వకేట్ బిచ్చాల తిరుమలరావు, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షకార్యదర్శి వాచేపల్లి లక్ష్మారెడ్డి,గడ్డం వెంకట్ గౌడ్,నాయకులు బంక మల్లయ్య,పసుపులేటి వెంకట్,కోటి అనంతరాములు,కోడె బాబు, మరికంటి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



# సైబర్ నేరాలపై అవగాహన

**ప్రజలకు అవగాహన కల్పిస్తున్న ఎస్సై,ఎన్. రాజారామ్.**

**కారేపల్లి,మే 21, ప్రజా జ్యోతి:** సైబర్ నేరాలు రోజురోజుకూ పెరిగిపోతున్నాయి, టెక్నాలజీని వాడుకొని నేరగాళ్లు ప్రజల సొమ్ము దోచుకుంటున్నారనీ కారేపల్లి ఎస్సై,ఎన్ రాజారామ్ అన్నారు.మంగళవారం కారేపల్లి పోలీస్ స్టేషన్ ప్రధాన రహదారిపై ప్రజలకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఎస్సై రాజారాం మాట్లాడుతూ..వాట్సాప్,ఫేస్బుక్,ఇతర యాప్లు, లింకులు,ఈ మెయిల్స్ తో హ్యాకర్లు మోసాలకు పాల్పడుతున్నారనీ ప్రజలు అప్రమత్తమై నేరాల నియంత్రణపై దృష్టి సారించాలన్నారు .ప్రజలు, విద్యార్థులు,యువకులు వారి ఉచ్చులో పడకుండా విస్తృతమైన అవగాహన కలిగి ఉండాలన్నారు. అనవసర లింకులను క్లిక్ చేయడంతో కలిగే అనర్థాలు, నష్టాలు భారీ స్థాయిలో ఉంటాయని గుర్తుచేసారు. అపరిచిత వ్యక్తులతో ఫోన్ కాల్,వాట్సాప్,ఫేస్బుక్, చాటింగ్కు దూరంగా ఉండాలని,ఓటీపీలు వస్తే ఎవరికీ చెప్పవద్దని సూచిస్తున్నారు.సైబర్ నేరాలపై కంప్లైంట్ చేయదలచిన వారు 1930 నెంబర్ కి కాల్ చేసి ఫిర్యాదు చేయవచ్చని అన్నారు.ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది,ప్రజలు పాల్గొన్నారు.




# కంకర పోశారు.. రోడ్డు మారిచారు.

- దుమ్ము, ధూళితో ఇబ్బంది పడుతున్నాము.
- నాగయ్య గుంపు గ్రామస్తుల ఆవేదన.

**కారేపల్లి, మే21, ప్రజా జ్యోతి:** సింగరేణి మండలం పోలంపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని నాగయ్య గుంపు రోడ్డు పరిస్థితి వర్ణనాతీతంగా ఉంది. ఈ సందర్భంగా మంగళవారం గ్రామస్తులు రోడ్డుపై నిరసన తెలియజేశారు. ఈ సంఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. నాగయ్య గుంపు ఊరు ప్రారంభం నుంచి గుంపు మీదుగా ఊరి చివర వరకు సుమారు రెండు కిలోమీటర్ల మేర రోడ్డు నిర్మాణం కోసం ఏడాదిన్నర క్రితం తీవ్రమైన ఆందోళన చేపట్టడంతో రోడ్డు మంజూరై వెంటనే నిర్మాణం ప్రారంభమైంది. కంకర మిక్సర్ పోసి రోడ్డు పనులు ఆపేశారు. అంతే ఇక ఇప్పటివరకు సంవత్సరం కావస్తున్నా ఆ కంకర అలాగే ఉండి రోడ్డు మాత్రం పూర్తి కాలేదు. దీంతో రోడ్డు పైన వచ్చే దుమ్ము అంతా తమ ఇళ్ళలోనే చేరుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఉదయం కూలి పనులకు వెళ్లే సమయంలో ఇంటి పనులు మొత్తం ముగించుకొని సాయంత్రం తిరిగి వచ్చేసరికి చూస్తే ఇంటి బయట ఆరేసిన బట్టలతో సహా అన్ని దుమ్ముతో కప్పి వేసినట్టు ఉంటున్నాయని గ్రామస్తులు వాపోయారు. అసలు సింగరేణి మండలం, నియోజకవర్గ ప్రజా ప్రతినిధులకు తమ ఊరు గుర్తుందా..? కేవలం ఓట్లకు మాత్రమే ఆదివాసి గ్రామాలు గుర్తుకు వస్తాయా అని ఆవేదనవ్యక్తంచేశారు . సంవత్సరం కావస్తున్నా రోడ్డు పూర్తి కాకపోవడం పట్ల అధికారుల నిర్లక్ష్యమా.. లేక ఆదివాసీలు అంటే చిన్న చూపా అనిఅన్నారు. సమస్యను పరిష్కరించకపోతే ఎటువంటి నిరసన కైనా వెనుకాడేది లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తంచేశారు. కాగా గ్రామానికి చెందిన నాయకుడు పునేం శివరాం మాట్లాడుతూ కేవలం ఎన్నికల అప్పుడు మాత్రమే మేము గుర్తుకు వస్తామని సమస్యలను అడుగుతుంటే పట్టించుకునే నాధుడే కరువయ్యారన్నారు. గత ఎమ్మెల్యే దృష్టికి సమస్యలు తీసుకుని వెళ్లడంతో రోడ్డు మంజూరు చేశాడని, నేటికి పూర్తి కాకపోవడం దురదృష్టకరమన్నారు. కాంట్రాక్టర్ కేవలం కంకర మిక్సర్ పోసి పూర్తిస్థాయిలో రోడ్డు నిర్మాణం చేపట్టకపోవడంతో ఈ రహదారి గుండా వాహనాలు ప్రయాణించాలంటే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. ద్విచక్ర వాహనం పైన వెళ్తున్న సమయంలో అనేకసార్లు ప్రమాదాలకు గురై గాయాలైన సంఘటనలు ఉన్నాయన్నారు. అత్యవసర పరిస్థితులలో వాహనాలు రావడానికి సైతం తీవ్ర ఇబ్బంది కలుగుతుందన్నారు. రాబోయే వర్షాకాలంలో ఇలాగే ఉంటే మండల కేంద్రానికి ఈ గ్రామంతో సంబంధాలు తెగిపోతాయి. సంవత్సరం పాటు రోడ్డు నిర్మాణం జాప్యం జరగడం చూస్తుంటే అధికారులు, కాంట్రాక్టర్ నిర్లక్ష్యం కనిపిస్తుందన్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, అధికారులు రోడ్డును పూర్తిస్థాయి నిర్మాణం చేపట్టి తమ సమస్యను పరిష్కరించాలన్నారు. ఇలాగే జాప్యం కొనసాగితే గ్రామస్తులందరితో కలిసి కార్యాలయాల ఎదుట నిరసన చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎట్టిభద్రమ్మ, కొరసా నాగమణి, పాయం సరస్వతి, బొర్ర వెంకటేశ్వర్లు, కొరసా శంకర్, ఈసం మనోజ్, చుంచు వెంకటేశ్వర్లు, ఈసం రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# మల్లన్న విజయాన్ని ఆపలేరు...



(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మి.. ఉపాధి అవకాశాలను దెబ్బతీసిందని అన్నారు. తెలంగాణకు ఇచ్చిన హామీలను విస్మరించారని తెలిపారు. రాష్ట్రంలో బీజేపీ ఆటలు సాగవని, ఈ లోకసభ ఎన్నికల్లో ఉన్న కొద్ది సీట్లూ ఊడతాయని చెప్పారు.

**శీనన్నా.. చట్టసభకు తీసుకెళ్లన్నా: తీన్మార్ మల్లన్న**

“ అన్నా.. పొంగులేటి శీనన్నా ఎమ్మెల్సీ ఎన్నికల్లో నన్ను గెలిపించి.. చట్టసభకు తీసుకెళ్లన్నా.. అని ఖమ్మం, నల్లగొండ, వరంగల్ పట్టభద్రుల కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డిని వేదికపై ఆప్యాయంగా కోరారు. గత ప్రభుత్వంలో కేసీఆర్, కేటీఆర్ తీన్మార్ మల్లన్న పట్ల కక్షపూరితంగా వ్యవహరించాలని, రోజుల తరబడి జైల్లో పెట్టి, భార్యా బిడ్డలకు మనశ్శాంతి లేకుండా చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇకపై వారి కుతంత్రాలు చెల్లబోవని అన్నారు. బీఆర్ఎస్ పట్టభద్రులను రోడ్డున పడేసిందని, వారి స్వార్థానికే ఈ ఉప ఎన్నిక వచ్చిందని తెలిపారు.

# ఆర్టీసీ ప్రయాణికులకు మజ్జిగ పంపిణీ చేసిన ఏనోష్ కుమార్



**కల్లూరు మే 21(ప్రజా జ్యోతి):** మేజర్ గ్రామ పంచాయతీకి చెందిన రెవ.పి ఏనోష్ కుమార్ (ఏఐసీసీ స్టేట్ ప్రెసిడెంట్) తన సహృదయంతో కల్లూరు బస్టాండులో ప్రయాణికులకు, ఆర్టీసీ సిబ్బందికి ఉచితంగా మంగళవారం మజ్జిగ పంపిణీ చేశారు.60 రోజుల మజ్జిగ పంపిణీ కార్యక్రమంలో భాగంగా 50 వ రోజు ప్రయాణికులందరికీ ఉచిత మజ్జిగ పంపిణీ చేసినారు.టీం సత్తుపల్లి తరపున ప్రయాణికుల తరఫున పి.ఏనోశ్ కుమార్ కి కృతజ్ఞతలు తెలియజేస్తూ. వారికి వారి కుటుంబ సభ్యులకు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు.

# వనంవారికిష్టాపురం బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు సతీష్ మృతి.

**పలువురు నివాళులు.**



**ముదిగొండ మే 21(ప్రజా జ్యోతి):** మండలపరిధిలో వనంవారి కిష్టాపురం గ్రామానికి చెందిన భారత రాష్ట్ర సమితి(బిఆర్ఎస్) గ్రామ శాఖ అధ్యక్షులు నీరుకొండ సతీష్(40) అనారోగ్యంతో మంగళ్‍వారం మృతి చెందారు.మృతుడు సతీష్ కు భార్య, కుమారుడు ఉన్నారు. బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు సతీష్ మృతదేహాన్ని సందర్శించి పుష్పగుచ్చాలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఆయన మృతికి సంతాపాన్ని వ్యక్తం చేస్తూ కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని వారు తెలిపారు.



# ఆయిల్ ఫామ్ తోటలను పరిశీలించిన మేనేజర్ భారతి.

**కారేపల్లి,మే21,ప్రజాజ్యోతి:** సింగరేణి మండలంలో గల ఆయిల్ పామ్ రైతుల తోటలను మంగళవారం ఖమ్మం జిల్లా ఆయిల్ పేడ్ మేనేజర్ భారతి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పామాయిల్ మొక్కలను నాటిన తర్వాత ఎలా పెంచాలి, వాటి సంరక్షణ ఎలా చేయాలని రైతులకు పలు సూచనలు సలహాలు తెలియజేశారు. రాబోవు భవిష్యత్తు కాలంలో మన భారతదేశంలో పామాయిల్ దిగుమతలను తగ్గించు కునేందుకు మన రైతులు అధిక మొత్తంలో పామాయిల్ సాగును చేయటంలో ముందుండాలని రైతులకు సూచనలు చేశారు. పామాయిల్ ప్లాంట్లను ఏర్పాటు చేసే రైతులకు భారత ప్రభుత్వం, తెలంగాణ ప్రభుత్వం సబ్సిడీలను అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పామ్ ఆయిల్ రైతులు ఆళ్ల సత్యనారాయణ, పాలిక కోటయ్య, యాకూబ్ పాషా, వద్దే లక్ష్మణరావు, కోటయ్య, ఎడవెల్లి శ్రీనివాస రెడ్డి, ధారావత్ పాండ్యా నాయక్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## పాత కమలాపురంలో డి ఎం ఎఫ్ టి నిధులతో సిసి రహదారి.



**కారేపల్లి, మే 21, ప్రజా జ్యోతి:** సింగరేణి మండల పరిధిలోని పాత కమలాపురం గ్రామంలో 8 లక్షల రూపాయల వ్యయంతో డి ఎం ఎఫ్ టి నిధులతో మంగళవారం సిసి రహదారి పనులు ప్రారంభించారు.పాత కమలాపురం గ్రామపంచాయతీలోని ధరావత్ పాండ్యా నాయక్ ఇంటి నుండి బానోత్ రాంబాబు ఇంటి వరకు డిఎంఎఫ్టి నిధుల నుండి 3 లక్షల రూపాయలు సిసి రోడ్ వేశారు. అదేవిధంగా కాటినేని రామారావు ఇంటి నుండి నూకారపు లక్ష్మయ్య ఇంటి వరకు 5 లక్షల రూపాయల తో సిసి రోడ్డు నిర్మాణము చేపట్టినారు. పాత కమలాపురం మాజీ సర్పంచ్ బానోత్ పద్మ మంగ్యా నాయక్ పర్యవేక్షణ లో ఈ పనులు నిర్వహిస్తున్నారు.

## 5 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత

**సత్తుపల్లి మే 21 ప్రజా జ్యోతి ఆర్. సి:** సత్తుపల్లి మండల పరిధిలోని సదాశివుని పేట శివారులో ఆటోలో తరలిస్తున్న 5 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని మంగళవారం ఆంధ్రా కి తరలిస్తుండగా , విశ్వసనీయ సమాచారం మేరకు హెడ్ కానిస్టేబుల్ హరి ప్రసాద్ పట్టు కొని కేసు నమోదు చేశారు.



# అర్ధరాత్రి బాలుడు అపహరణం

**సత్తుపల్లిలో కలకలం రేపుతున్న 11 నెలల చిన్నారి కిడ్నాప్....**

**సత్తుపల్లి మే 21 ప్రజా జ్యోతి ఆర్. సి. :** సత్తుపల్లి మున్సిపాలిటీ పరిధిలో అర్ధరాత్రి అభం శుభం తెలియని చిన్నారి కిడ్నాప్ అయిన సంఘటన కలకలం రేపుతున్నది. తల్లిదండ్రులు తెలిపిన వివరాలు ప్రకారం మున్సిపాలిటీ పరిధిలో గుడిపాడు రోడ్ లో గుడారాలలో నివాస వుంటున్న వానరాశి జంపన్న దుర్గ దంపతుల ఏకైక కుమారుడు సాయి దేవాన్ష్ (11 నెలలు ) వారం క్రితమే పాల్వంచ నుండి సత్తుపల్లికి వచ్చి గ్యాస్ స్టవ్ , మిక్సీలు రిపేర్ చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. సోమవారం యధావిదంగానే తాము నివాసం ఉంటున్న గుడారంలో పడుకున్నారు. అర్ధరాత్రి ఒంటి గంట తర్వాత తల్లికి మేలుకువ రావడంతో పక్కనే ఉన్న చిన్నారి కనిపించలేదు దీనితో ఆందోళన చెందిన ఆమె చుట్టుప్రక్కల వెతికిన దొరకక



పోయేసరికి గుర్తుతెలియని వ్యక్తులు తమ బిడ్డను అపహరించారని గ్రహించి స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. గతంలో ఎన్నడు సత్తుపల్లిలో కిడ్నాప్ జరగలేదు ఒక్కసారిగా ఈ వార్త ద్రావణంల వ్యాపించడంతో సత్తుపల్లి పట్టణ ప్రజలు భయ బ్రాంతులకు గురవుతున్నారు.

# తీన్మార్ మల్లన్న కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించండి

**కాంగ్రెస్ జిల్లా నాయకులు చావా శివరామకృష్ణ**





**తిరుమలాయపాలెం, మే 21, ప్రజా జ్యోతి :** నిత్యం ప్రజల గొంతుకగా పోరాడిన తీన్మార్ మల్లన్న కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా మన ముందుకు వస్తున్నాడని అత్యధిక మెజారిటీతో పట్టబద్రులు గెలి పించాలని జిల్లా నాయకులు చావా శివరామకృష్ణ పిలుపునిచ్చారు. ఖమ్మం, నల్లగొండ, పట్టుభద్రుల ఉప ఎన్నికలలో భాగంగా కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న విజయాన్ని కాంక్షిస్తూ టీసీవీ రెడ్డి ఫంక్షన్ హాల్ లో ఏర్పాటుచేసిన సన్నాక సమావేశానికి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తీన్మార్ మల్లన్న ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. చావా శివరామకృష్ణ శాలువా కప్పి ఆహ్వానించారు. అనంతరం పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ తీన్మార్ మల్లన్న లక్ష 25 వేల ఓట్ల మెజారిటీతో విజయం సాధించబోతున్నాడని పట్టుభద్రులు నా అభిమానులు, చావా శివరామకృష్ణ అభిమానులు గ్రామాలలో, వార్డులలో, మండలాలలో బ్యాలెట్ రెండు లో ఉన్న తీన్మార్ మల్లన్న కు మొదటి ప్రాధాన్యత ఒకటి వేసి గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పట్టుభద్రులకు, పొంగులేటి అభిమానులకు, కాంగ్రెస్ నాయకులకు, కార్యకర్తలకు జిల్లా నాయకులు చావా శివరామకృష్ణ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు.

## సతీష్ మృతదేహానికి లింగాల నివాళి.

**ముదిగొండ మే 21(ప్రజా జ్యోతి):** మండలపరిధిలో వనంవారికిష్టాపురం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు నీరుకొండ సతీష్ అనారోగ్యంతో మంగళవారం మృతి చెందాడు. జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు సతీష్ మృతదేహాన్ని సందర్శించి పుష్పగుచ్ఛాలు వేసి నివాళులర్పించారు.కుటుంబసభ్యులతో మాట్లాడి సతీష్ మృతికి గల కారణాలను ఆయన అడిగి తెలుసుకున్నారు. సతీష్ మృతికి సంతాపాన్ని వ్యక్తం చేస్తూ కుటుంబసభ్యులకు ఆయన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.ఈకార్యక్రమంలో ముదిగొండ సొసైటీ చైర్మన్ తుపాకుల యలగొండస్వామి, పలువురు బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.




## తాగునీటి సమస్య పై నడుం బిగించిన రాజారం యువత.



**తిరుమలాయపాలెం, మే 21, ప్రజా జ్యోతి :** పాలేరు నియోజకవర్గం రెవిన్యూ శాఖ మంత్రివర్యులు పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి ఇలాఖాలో తిరుమలయపాలెం మండలం రాజారం గ్రామంలో గత రెండు నెలలుగా మూడు మోటార్లు పూర్తిగా చెడిపోయి తాగునీటికి జనం ఇబ్బంది పడుతున్నారు. రెండు రోజుల క్రితం గ్రామపెద్దలు రెండు మోటార్లు స్వంత నిధులతో ఏర్పాటు చేయగా సామ వారి బజార్లో సుమారుగా 100 కుటుంబాలు తాగునీరు లేక ఇబ్బంది పడుతున్న విషయం పత్రికల్లో చూసి గ్రామ యువకులు బాణాల వెంకట్ రెడ్డి, కొప్పుల ఉపేందర్ రెడ్డి, రంగాపురం బాలకృష్ణ గౌడ్, పేర్ల గణేష్, పేర్ల నాగయ్య, కందాళ క్రాంతికుమార్ తదితరులు ముందుకు వచ్చి చందాలు వేసి ఈరోజు కొత్త మోటార్ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామపెద్దలు సామబజార్ ప్రజలు యువతను అభినందించారు.

# గెలిపిస్తే నిరుద్యోగులకు గ్రాడ్యుయేట్లకు అండగా ఉంటా : తీన్మార్ మల్లన్న




వైరా, మే 21 ( ప్రజా జ్యోతి ): ఖమ్మం జిల్లా వైరా నియోజకవర్గ కేంద్రంలోజ ఖమ్మం నల్గొండ వరంగల్ పట్ట బద్రుల ఎమ్మెల్సీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న విజయాన్ని కాంక్షిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న, ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, ఎంపీ అభ్యర్థి రఘురామిరెడ్డి పాల్గొన్నారు. ఎమ్మెల్సీ అభ్యర్థి మల్లన్న మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ రెడ్డి అసమర్థత వల్లే ఉప ఎన్నిక వచ్చింది. ఎమ్మెల్సీ అయి గ్రాడ్యుయేట్లను నిరుద్యోగులను మోసం చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలి అని, తనను గెలిపిస్తే నిరుద్యోగులకు గ్రాడ్యుయేట్లకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తాం అని భరోసా ఇచ్చారు. నియోజకవర్గ నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

## పెనుబల్లి మండల కాంగ్రెస్ పార్టీ అద్వర్యం లో రాజీవ్ గాంధీ 33వ వర్ధంతి సభ



పెనుబల్లి, మే 21 (ప్రజాజ్యోతి): పెనుబల్లి మండలం వియం బంజర కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు మంగళవారం మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ 33వ వర్ధంతి సందర్భంగా సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ ఆదేశాల అనుసారం తిరువూరు రోడ్ నందుగల వియ్యం బంజర కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు నాయకులు కార్యకర్తల ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ వర్ధంతి సభను ఏర్పాటు చేయడం జరిగింది. నాయకులు రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలతో నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెనుబల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆధునిక భారత నిర్మాత రాజీవ్ గాంధీ



ప్రజాజ్యోతి, 21 మే (ఖమ్మం ప్రతినిధి) : తీన్మార్ మల్లన్న విజయం ఎప్పుడో ఖాయమైనదని, గతంలో కేవలం సాంకేతికంగా ఓడిన ఆయన ఇప్పుడు ఎమ్మెల్సీ గా చట్టసభల కు వెళ్ళటం ఖాయమని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆశాభావం వ్యక్తం చేశారు.. ఖమ్మం నగరంలోని ఎస్సార్ కన్వెన్షన్ హాల్ లో నిర్వహించిన ఖమ్మం నల్గొండ వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు... సాంకేతిక సమాచార విప్లవానికి నాంది పలికింది భారత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ కి నివాళులు అర్పించారు... భారతదేశం ప్రపంచ పటంలో నిలబెట్టిన ఘనత స్వర్గీయ రాజీవ్ దని తెలిపారు.. ఎక్కడ ఏ టెక్నాలజీ కావాలన్నా భారతీయులు కోసం పెద్ద పెద్ద కంపెనీలు అన్వేషిస్తున్నాయని, ఆయన స్ఫూర్తి ని మనమందరం నిలపాలని కోరారు... రానున్న ఎమ్మెల్సీ ఎన్నికలలో ప్రజల కోసం పని చేసే తీన్మార్ మల్లన్న ను అత్యధిక మెజారిటీ సాధించేలా కృషి చేయాలని కోరారు... సన్న బియ్యం పండించే ప్రతి రైతుకు 500 బోనస్ గా చెల్లించే నిర్ణయం ప్రభుత్వ చేసిందన్నారు.. రైతుల గురించి కొందరు మొసలి కన్నీరు కారుస్తున్నారని, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి కనీసం 6 నెలలు కాకుండానే ప్రజా సంక్షేమం లో అనేక మైలు రాళ్ళు సాధించిందని తుమ్మల అన్నారు... ప్రజా సంక్షేమం లో ప్రజల మనస్సులు గెలుచుకున్న ప్రభుత్వంపై ప్రతిపక్షాలు ఏడుస్తున్నాయని, ఎప్పుడు ఎడవాలో తెలియని సన్నాసులు రాష్ట్రంను అప్పుల కుప్ప చేశారని ఎద్దేవా చేశారు.



## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా అధికారులు

వైరా, మే 21 (ప్రజా జ్యోతి): ఖమ్మం జిల్లా వైరా వ్యవసాయ మార్కెట్ నందు డీసీఎంఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రాష్ట్ర సివిల్ సప్లై కమిషనర్ సురేంద్ర మోహన్, జాయింట్ కలెక్టర్ మధుసూదన్ నాయక్, సివిల్ సప్లై డిఎం శ్రీలత, పరిశీలించారు. ఈ సందర్భంగా ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ఉన్న రైతులను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా కొనుగోలు చేసి మద్దతు ధరను అందించాలని కోరారు. ఈ సందర్భంగా రైతులు సన్న రకం వరి ధాన్యాన్ని ఎక్కువ ధరకు కొనుగోలు చేసే విధంగా కృషి చేయాలని కోరారు. రైతులు తెచ్చిన ధాన్యాన్ని మిల్లర్లు కొర్రీలు పెట్టకుండా ధాన్యాన్ని దిగుమతి చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీఎస్ఓ చందన్ కుమార్ పలువురు అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ రాజీవ్ గాంధీ వర్ధంతి ఘన నివాళి

**పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఏదునూరి సీతారాములు**

వైరా, మే 21 ( ప్రజా జ్యోతి ): వైరా మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ నిర్వహించి వారి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించినారు. ఈ సందర్భంగా వైరా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఏదునూరి సీతారాములు మాట్లాడుతూ అతి చిన్నవయస్సులోనే రాజీవ్ గాంధీ 40 యేళ్ళ వయసులోనే భారత ప్రధాని గా సేవలందించారు. ఆయన అనేక సంస్కరణలు తెచ్చి దేశ అభివృద్ధిని పరుగులు పెట్టించినా ఘనత ఆయనకే దక్కుతుంది. ప్రధానమంత్రి పర్యటనలో ఉండగా కొంతమంది దుండగులు మానవ వాము ద్వారా హత్య చేసిన వారి మరణ వార్త విన్న దేశ ప్రజలు దిగ్భ్రాంతికి గురైనారు. దేశ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచే వ్యక్తి ఎవరైనా ఉన్నారంటే అది ఒక్క రాజీవ్ గాంధీనే అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వైరా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి, వైరా మున్సిపాలిటీ ఛైర్మన్ సూతకాని జైపాల్, వైరా సొసైటీ ఛైర్మన్ బొర్రా రాజశేఖర్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పాలేటి నరసింహారావు, జిల్లా కాంగ్రెస్ నాయకులు పొదిల హరినాథ్, వైరా నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పమ్మి అశోక్, చప్పిడి వెంకటేశ్వరరావు, పనితీ శ్రీను, మిట్టపల్లి నాగేశ్వరరావు (నాగి), గుగులోతు రాము, ఏదునూరి శ్రీను, ధర్నా రాజశేఖర్, వంకుడోతు భిక్య, బండారు నాగరాజు, ఏదునూరి కోటయ్య, పాసంగులపాటి రవి, కన్నెగంటి హుస్సేన్, వెంకటరావు, కొమరనేని కిరణ్, షేక్ జాని, దురిసెట్టి నరసింహారావు, షేక్ రహీమ్, దుగ్గిరాల బాలస్వామి, వేముల కుమార్, డీ నరేష్, జీ. మురళి, తదితరులు పాల్గొన్నారు.





# భౌతిక శాస్త్ర విభాగంలో డాక్టరేట్ పొందిన నార్సింగ్ శ్రీనివాసరావు

**పెనుబల్లి, మే 21 (ప్రజాజ్యోతి):** ఎనుబల్లి మండలం ముత్తగూడెం గ్రామానికి చెందిన నార్సింగ్ శ్రీనివాసరావు కు కాకతీయ విశ్వవిద్యాలయం భౌతిక శాస్త్ర విభాగంలో డాక్టరేట్ ను పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య ఎస్ నరసింహాచారి ప్రకటించారు. "ఏ స్టడీ ఆన్ ఫిజికల్ అండ్ కెమికల్ ప్రాపర్టీస్ ఆఫ్ సమ్ ఇరాడియేటెడ్ బయోపాలిమర్స్ " అనే సిద్ధాంత గ్రంథాన్ని డాక్టర్ ఎస్ కాళహస్తి పర్యవేక్షణలో డాక్టరేట్ పూర్తి చేశారు. ముత్తగూడెం గ్రామం నుంచి తన కూతురు శ్రీ నవ్య కూడా డాక్టర్(యం.బీ.బీ.యస్) చదువులు పూర్తి చేసిన మొదటి వ్యక్తి, శ్రీనివాసరావు ప్రస్తుతం యస్.ఆర్.అండ్.బి.జి.ఎన్.ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఖమ్మం నందు అసిస్టెంట్ ప్రొఫెసర్ గా పనిచేస్తున్నారు. ఈ సందర్భంగా పలువురు గ్రామస్తులు శ్రీనివాసరావును అభినందించారు.

# పట్టభద్రుల ఎన్నికల్లో కాంగ్రెస్

**సంగెం మే 21,(ప్రజా జ్యోతి):** వరంగల్, ఖమ్మం, నల్గొండ పట్టభద్రుల బిజెపి ఎమ్మెల్సీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి కి మద్దతుగా వరంగల్ జిల్లాలోని, పరకాల నియోజకవర్గం గీసుకొండ మండలం, గ్రేటర్ వరంగల్ 15 వ డివిజన్ మొగిలిచర్ల లో బిజెపి డివిజన్ అధ్యక్షులు బిల్లా రమేష్ ఆధ్వర్యంలో మొగిలిచర్ల లో ఉన్న ఎమ్మెల్సీ ఓటర్స్, ప్రైవేట్ టీచర్స్, ప్రభుత్వ ఉద్యోగులు, డిగ్రీ అయిపోయి ఎమ్మెల్సీ ఓటు ఉన్న అభ్యర్థుల ఇండ్లకు వెళ్లి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు ఎందుకు వేయాలో వివరిస్తూ పాంప్లెంట్ ఇస్తూ, డోర్ స్టిక్కర్ వేస్తూ కలవడం జరిగింది. ఈ కార్యక్రమానికి బిజెపి వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు రాదారపు శివకుమార్ హాజరై మాట్లాడుతూ కాంగ్రెస్ అభ్యర్థి చింతపండు నవీన్, అలియాస్ తీన్మార్ మల్లన్నకు ఓటు వేసిన, బిఆర్ ఎస్ అభ్యర్థి ఏనుగుల రాకేష్ రెడ్డికి ఓటు వేసిన అవి మురికి కాలువలో వేసినట్లేనని అన్నారు. తీన్మార్ మల్లన్న గెలిసిన, ఏనుగుల రాకేష్ రెడ్డి గెలిచిన డిగ్రీ పట్టబద్రులకు, ప్రైవేటు ఉద్యోగస్తులకు, ఒరిగేది ఏమీ లేదని గంగిరెద్దుల తల ఊపడం తప్ప వీరి వల్ల ప్రయోజనం ఏమి ఉండదని అన్నారు. ఈ ఎమ్మెల్సీ ఎన్నికలలో బిజెపి అభ్యర్థి గెలిస్తే విద్యార్థుల ప్రశ్నాన, విద్యారంగం పట్ల కొనసాగుతున్న వివక్షపై ప్రభుత్వంతో కొట్లాడే అవకాశం కోసం బిజెపి అభ్యర్థిని గెలిపించాలని కోరారు. ప్రైవేట్, ప్రభుత్వ, డిగ్రీ అయిపోయి నిరుద్యోగులుగా ఉన్న వారికి ప్రయోజనం చేకూరుతుందని తెలంగాణలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం పై ఒత్తిడి పెంచేందుకు ఉపయోగపడుతుందని అన్నారు. కావున ప్రతి బిజెపి కార్యకర్త, బిజెపి నాయకులు భారతదేశ సరిహద్దు సైనికుల వలె గుజ్జుల పేమేంద్ర రెడ్డి గెలుపు కోసం అహర్నిశలు శ్రమించి పనిచేయాలని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి ఆదెపు రమేష్, సొసైటీ డైరెక్టర్ లెంకలపల్లి స్వామి, రాచమల్ల వీరస్వామి, రాధారపు మల్లికార్జున్, కుసుమల్ల రవి కార్యకర్తలు పాల్గొన్నారు.



# రైతులు ఇబ్బందులు పడకూడదు...




**ప్రజాజ్యోతి, 21 మే (ఖమ్మం ప్రతినిధి) :** ఖమ్మం మే 21: జిల్లాలో ధాన్య కొనుగోలు కేంద్రాల ద్వారా రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ధాన్య కొనుగోళ్లు జరపాలని ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రత్యేక అధికారి, రాష్ట్ర గనులు, భూగర్భ శాఖల కార్యదర్శి సురేంద్ర మోహన్ తెలిపారు. మంగళవారం ప్రత్యేక అధికారి, ఖమ్మం నూతన కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ తో కలిసి అధికారులతో ధాన్య కొనుగోలు, త్రాగునీటి సరఫరా, అమ్మ ఆదర్శ పాఠశాలల పనుల పురోగతి, గనులు, భూగర్భ శాఖల లక్ష్యాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి, జిల్లాలో యాసంగి ధాన్యం దిగుబడి అంచనా, కొనుగోలు కేంద్రాల ద్వారా సేకరణ, ఇంకనూ రావాల్సిన ధాన్య అంచనాలపై, ధాన్య కొనుగోలు కేంద్రాల వద్ద సదుపాయాల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. వేసవిలో జిల్లాలో త్రాగునీటి సరఫరాలో ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టిన జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, అధికారులను ప్రత్యేక అధికారి అభినందించారు. పాలేరు, వైరా రిజర్వాయర్లలో జులై నాటికి త్రాగునీటి సరఫరాకై కావాల్సిన నీరు అందుబాటులో ఉన్నట్లు, త్రాగునీటి సరఫరాకు ఎలాంటి సమస్యలు లేవని అధికారులు, ప్రత్యేక అధికారికి వివరించారు. జులై నాటికి త్రాగునీటికి అవసరమైతే స్థానిక వనరులను ఉపయోగంలోకి తెచ్చుకోవాలని ప్రత్యేక అధికారి సూచించారు. అమ్మ ఆదర్శ పాఠశాలల పనుల పురోగతి పై ప్రత్యేక అధికారి సంతృప్తి చెందారు. మంజూరు పనులన్నీ, పాఠశాలల పునఃప్రారంభం లోగా పూర్తి చేయాలని, విద్యార్థులకు తమ పాఠశాలల్లో మార్పు కనిపించాలని ఆయన తెలిపారు. జిల్లాలో గనులు, భూగర్భ శాఖ కార్యకలాపాలు, జిల్లాలో ఖనిజ వనరుల లభ్యత, రెవెన్యూ లక్ష్యం, వసూళ్ల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. అక్రమ ఇసుక రవాణాను పకడ్బందీగా నియంత్రించాలన్నారు. శాఖ రెవిన్యూ వసూళ్లపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ మాట్లాడుతూ, జిల్లాలో 1,20,000 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు అంచనా ఉన్నట్లు, ఇప్పటికి 20,000 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 157 ధాన్య కొనుగోలు కేంద్రాలను ఏర్పాటుచేసినను, 90 కేంద్రాల్లో మాత్రమే ధాన్య కొనుగోళ్లు జరిగినట్లు ఆయన అన్నారు. అన్ని కొనుగోలు కేంద్రాల్లో తూకం, తేమ పరీక్ష యంత్రాలు, టార్పాలిన్, రైతులకు అన్ని రకాల మౌళిక సదుపాయాల కల్పన చేసినట్లు ఆయన అన్నారు. మిల్లర్లు, వ్యాపారులు కనీస మద్దతు ధర కంటే ఎక్కువ ధర చెల్లించి, రైతుల కల్లాల వద్ద నుండే ధాన్యం కొనుగోళ్లు చేస్తున్నారని, దీంతో కొనుగోలు కేంద్రాలకు ధాన్యం రాక తగ్గినట్లు ఆయన అన్నారు. మద్దతు ధరకు మించి ఎక్కువ ధరకు మిల్లర్లు, వ్యాపారులు నేరుగా కొనుగోలు చేయడంతో, రైతులకు లబ్ధి చేకూరి, ఆనందంగా ఉన్నారని ఆయన తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యం ఎప్పటికప్పుడు ట్యాగ్ చేసిన మిల్లులకు తరలిస్తున్నట్లు, ధాన్య కొనుగోలులో జిల్లాలో ఎలాంటి సమస్యలు లేవని ఆయన అన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాలల క్రింద జిల్లాలో 753 పాఠశాలల్లో అభివృద్ధి పనులకు మంజూరులు ఇచ్చామన్నారు. 651 పాఠశాలల్లో పనులు ప్రారంభించగా, 102 పాఠశాలల్లో పనులు ప్రారంభించాల్సి ఉందన్నారు. 226 పాఠశాలల్లో పనులు పూర్తి కాగా, 425 పాఠశాలల్లో పనులు పురోగతిలో ఉన్నాయన్నారు.

అనంతరం ప్రత్యేక అధికారి, అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్ తో కలిసి వైరాలో డిసిఎంఎస్ చే ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఉన్న రైతులతో మాట్లాడారు. ధాన్యం కొనుగోలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. రైతులతో సమస్యల గురించి అడగగా, అధికారులు అన్ని వసతులు కల్పించినట్లు, మద్దతు ధరకు ధాన్యం కొనుగోలు చేస్తున్నట్లు తెలిపారు. యాసంగి సీజన్ లో నిర్దేశించుకున్న లక్ష్యం మేరకు ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలని, అకాల వర్షాల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉంటూ రైతుల వద్ద నుంచి మద్దతు ధరపై ధాన్యం కొనుగోలు త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. అకాల వర్షాల నేపథ్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన టార్పాలిన్ అందుబాటులో ఉండేలా చూడాలని, రైతులకు ఇబ్బందులు లేకుండా తగు చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆయన సూచించారు.

పర్యటనలో ప్రత్యేక అధికారి, కొనిజర్ల మండల కేంద్రంలోని విజయలక్ష్మి పారా బాయిల్డ్ రైస్ మిల్ తనిఖీ చేశారు. ఒప్పందం మేరకు సిఎంఆర్ రైస్ అందించాలని అన్నారు. ఖరీఫ్, రబీ సిఎంఆర్ రైస్ అందజేతపై వివరాలు అడిగారు. ఖరీఫ్ లో 26 ఎసికే లు అందజేయాల్సి వుండగా, ఇప్పటివరకు 24 ఎసికే లు అందజేశారని, ఇంకనూ 2 ఎసికే లు బకాయి ఉన్నట్లు అధికారులు తెలిపారు. అదేవిధంగా ప్రస్తుత రబీ లో 41 ఎసికే లు అందజేతకు ధాన్యం తీసుకున్నట్లు ప్రత్యేక అధికారికి వివరించారు. ఖరీఫ్ బకాయి సిఎంఆర్ రైస్ వెంటనే అందించి, రబీ సిఎంఆర్ రైస్ అందజేతపై చర్యలు తీసుకోవాలని ప్రత్యేక అధికారి తెలిపారు.

ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు బి. సత్యప్రసాద్, డి. మధుసూదన్ నాయక్, జిల్లా వ్యవసాయ అధికారిణి విజయనిర్మల, జిల్లా పౌరసరఫరాల అధికారి చందన్ కుమార్, జిల్లా సహకార అధికారి సయ్యద్ ఖుర్షీద్, జిల్లా రవాణా అధికారిణి ఆఫ్రీన్ సిద్దిఖీ, జిల్లా మార్కెటింగ్ అధికారి అలీమ్, పౌరసరఫరాల జిల్లా మేనేజర్ శ్రీలత, మిషన్ భగీరథ ఎస్ఇ సదాశివ కుమార్, ఇఇ లు పుష్పలత, వాణిశ్రీ, వ్యవసాయ సహాయ సంచాలకులు సరిత, ఏపిడి నూరొద్దీన్, ఎఫ్సిఐ డివిజనల్ మేనేజర్ రంగ ప్రసాద్ నాయక్, అధికారులు తదితరులు పాల్గొన్నారు

